క్రీడలతో మానసిక ఉల్లాసం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐలయ్య

ఆలేరురూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 49వ జూనియర్ జిల్లా స్థాయి కబడ్డీ సెలెక్షన్స్ కార్యక్రమాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ సాంస్కృతిక కార్యదర్శి చింతకింది కృష్ణ, ఎంఏ ఎజాజ్, రేగు బాలనర్సయ్య, విజయ్‌కుమర్, మైసయ్య, రాములు, నీలం పద్మ, ప్రశాంత్, శమంత, తుంగ కుమార్, శ్రీకాంత్, యాదగిరి, ఉప్పలయ్య, మల్లేశం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొలనుపాక బ్రిడ్జి పరిశీలన

ఆలేరు మండలంలోని కొలనుపాక బ్రిడ్జిని ఆదివారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. వార్షాకాలంలో వాగు వస్తే లో లెవల్ బ్రిడ్జి దాటలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ క్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎజాజ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నూతన క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాలస్వామి, ఉపాధ్యక్షులు మల్లేష్, వెంకటేష్, సిద్దిరాములు, కుమార్, హైమద్ పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తెచ్చిన తంటా !

- చెరువులో డ్రోన్‌తో గడ్డి మందు పిచికారీ
- పక్క పొలాలపై మందు ప్రభావం
- ఎండిపోయిన వరిపొలాలు


ఎండిపోయిన పంట చేలు

భువనగిరి రూరల్ : చెరువులోని గుర్రపు డెక్కపై గడ్డి మందు పిచికారీ చేయడంతో దాని ఆనుకొని ఉన్న వరిపంట పొలాల్లో మందు పడి వరిచేలు ఎండిపోయిన సంఘటన మండలంలోని సూరేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని సూరేపల్లి గ్రామంలో ఉన్న ఊర చెరువు పక్కనే ఉన్న పొలాన్ని గ్రామంలోని రైతులు ఏనుగు రామిరెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నారు. ఈ భూమిలో ఈనెల 15న వరినాట్లు వేయగా ఈనెల 29న ఊర చెరువులో ఉన్న గుర్రపు డెక్కను తొలగించేందుకు సూరేపల్లి గ్రామానికి చెందిన మత్స్యసహకార సంఘం సభ్యులు కొందరు హానికరమైన గడ్డిమందు, పురుగుమందును డ్రోన్‌తో పిచికారీ చేయించారు. దీంతో పక్కనే ఉన్న వరి పొలంపై దాని ప్రభావం పడి ఆ చేలన్ని పూర్తిగా ఎండిపోయాయి. పొలానికి సంబంధించిన రైతులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పొలంలో వరి నాట్లు వేసి ఉన్న సమయంలో గ్రామానికి చెందిన మత్స్యసహకార సంఘం సభ్యులు ఊర చెరువులో గుర్రపు డెక్కను తొలగించేందుకు డ్రోన్‌తో హానికరమైన గడ్డి మందు, పురుగుల మందు పిచికారీ చేయడం వల్ల డ్రోన్ ద్వారా గడ్డి మందు పక్కనే ఉన్న పొలంలో పడటంతో పది ఎకరాల వరకు వరి నాట్లు పూర్తిగా ఎండి పోయాయని తెలిపారు. పోలంపక్కనే డ్రోన్ ద్వారా గడ్డి మందు వాడకూడదనే విషయం తెలిసినా కావాలనే హానికరమైన గడ్డి మందు డ్రోన్ ద్వారా పిచికారీ చేయడంతో పంట ఎండిపోయాయి. రూ. 8 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రూరల్ పోలిస్టేషన్‌లో బాధితులు కేసు పెట్టగా ఎస్ఐ సంతోష్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ధర్మేందర్‌రెడ్డికి డాక్టరేట్



మోత్కూరు : మండలం దాచారం గ్రామానికి చెందిన నేవూరి ధర్మేందర్‌రెడ్డికి డాక్టరేట్ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ ప్రకటించింది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వ పాలన శాస్త్రం నుంచి పీహెచ్‌డీ చేసినందుకు డాక్టరేట్ దక్కింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వహణ, అమలు తీరుపై పరిశోధన చేసినందుకుగాను డాక్టరేట్ అవార్డును యూనివర్సిటీ ప్రదానం చేసిందని ఆయన ఆదివారం విలేకరులకు తెలిపారు. ధర్మేందర్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్‌వీ విద్యార్థి విభాగం కీలక నాయకుడిగా తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యోజన విభాగం నాయకుడిగా ప్రస్తుతం పని చేస్తున్నాడు.

ఆర్థిక సాయం అందజేత

బీబీనగర్ : మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2005-2006బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి భార్గవి భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి రూ.17 500 ఆర్థిక సాయం అందజేశారు.

విద్యార్థులకు కరాటే పోటీలు


గెలుపొందిన బెల్టులతో విద్యార్థులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో స్థానిక సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం ఆవరణలో షిటూరియో ఇంటర్నేషనల్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు కరాటే పోటీలు నిర్వహించారు. ఆరు నెలలుగా శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే బెల్టుల కేటాయింపునకు పోటీలు నిర్వహించినట్లు మాస్టర్ అన్నెపు వెంకట్ తెలిపారు. జె.శివ, డి.కృష్ణసాయి (బ్రౌన్), కె.క్రితిక్‌రెడ్డి, ఎం.మనుతేజ్, ఈ.అఖిల్‌తేజ్, ఆర్.విక్రాంత్, ఒ.మానస, జి.మౌనిక, ఒ.వైష్ణవిలు (ఆరెంజ్ బెల్టులు) సాధించారు. పి.ప్రత్యీక్ష, పి.వి.దీక్ష, జె.రక్షణ, ఎస్.సాత్విక, ఎ.రాఖేష్, బి.నక్షత్‌రెడ్డి, జె.చందు, సి.హెచ్.హరికృష్ణ, ఎ.శివశంకర్‌లు (ఎల్లో బెల్టులు) సాధించారు. బెల్టులు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ పి.బాలరాజు, సాయి చైతన్య స్కూల్ కరస్పాండెంట్ బి.రవీందర్‌రెడ్డి అభినందించారు.

గ్రామసభలో అన్ని వసతులు కల్పించాలి


ఏర్పాట్లపై చర్చిస్తున్న మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి

చౌటుప్పల్ : గ్రామసభలో ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి తెలిపారు. పట్టణ కేంద్రంలోని 09, 10, 11వ వార్డులను ఆదివారం ఆయన సందర్శించారు. ఈనెల 02న జరిగే ప్రజాపాలన గ్రామసభల ఏర్పాట్లను స్థానిక కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అవసరమైన సూచనలు చేశారు. ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి రద్దీ లేకుండా చూసుకోవాలని, సిబ్బంది దరఖాస్తుదారులకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణ, సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజా భారతి సభ్యులకు సన్మానం


సూరోజు మంజులను సన్మానిస్తున్న నిర్వాహకులు

మోత్కూరు : హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో శనివారం రాత్రి నిర్వహించిన తెలంగాణ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ అవార్డుల ప్రదానోత్సవంలో మోత్కూరు ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు ఎస్.ఎన్.చారి, పూర్వ అధ్యక్షుడు తొర్ర ఉప్పలయ్య, ప్రతినిధులు బి.హన్మంతు, ఎస్.భాస్కరాచారి, మోత్కూరు బ్రహ్మచార్యులను ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవ నిర్వాహకురాలు మోత్కూరుకు చెందిన సినీ దర్శకురాలు సూరోజు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాహుబలి సినిమా చిత్ర కథా రచయిత విజయేంద్రప్రసాద్, విశ్రాంత న్యాయమూర్తి నేరెళ్ల మాల్యాద్రి, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు కృష్ణ, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులకు పతకాలు


పతకం, ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న అంబోజు అనిల్‌కుమార్

భువనగిరి : హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలిలి స్టేడియంలో ఈ నెల 30, 31వ తేదీల్లో నిర్వహించిన 8వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్-23లో జిల్లాకు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను కనబర్చి పతకాలను సాధించారు. 40ఏళ్ల వయస్సు అథ్లెటిక్స్ కేటగిరి విభాగంలో అంబోజు అనిల్‌కుమార్, రెండు బంగారు, ఒక కాంస్య పతకం, దొడ్ల విజయ వెండి పతకం, 50ఏళ్ల కేటగిరిలో పట్టణానికి చెందిన గోనూరు శ్రీనివాస్ బంగారు, వెండి పతకాన్ని సాధించినట్లు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి కె ధనంజనేయులు తెలిపారు. పతకాలను సాధించిన క్రీడాకారులను అభినందించి జాతీయ క్రీడా పోటీల్లో పతకాలను సాధించాలని కోరారు.

టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడిగా సత్తయ్య



వలిగొండ : జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడిగా వలిగొండకు చెందిన దంతూరి సత్తయ్య నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ కేంద్ర కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. సత్తయ్య 40 ఏళ్లుగా బీజేపీలో పని చేస్తున్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలకు గాను టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడిగా నియమించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, రాష్ట్ర, జిల్లా నాయకులకు సత్తయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ

- సాగు చేస్తుండగా అడ్డుకున్న దళితులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి సాగు చేస్తుండగా పట్టణానికి చెందిన దళితులు మాలమహానాడు ఆధ్వర్యంలో ఆదివారం అడ్డుకున్నారు. బిక్కేరు పరీవాహక భూమిని ఎవ్వరూ ఆక్రమించకూడదని 2012లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా అప్పట్లో ఆక్రమణదారుల నుంచి భూమిని స్వాధీనం చేసుకుంది. ఇటీవల ప్రభుత్వం మారడంతో ఆక్రమణదారులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని తిరిగి సేద్యం చేస్తున్నారు. దీనిపై ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అధికారుల ఆదేశాలను ఖాతరు చేయకుండా ఆక్రమణదారులు ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను తొలగించి భూమిని చదును చేసి వరి నాట్లు వేస్తున్నారు. మాలమహానాడు ఆధ్వర్యంలో దళితులు, భూపోరాటదారులు ఏకమై భూమి మీదికి వెళ్లి వరి నాట్లను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బోడ బాబురావు, దళితులు గుంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభంను కలిసిన ఎన్ఆర్ఐ పైళ్ల


ఎమ్మెల్యేతో పైళ్ల మల్లారెడ్డి

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన ప్రవాస భారతీయుడు పైళ్ల మల్లారెడ్డి ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైళ్ల సాకేత్‌రెడ్డి, పైళ్ల సంజీవ రెడ్డి, పైళ్ల ఉపేందర్ రెడ్డి, కుంభం శ్రీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను అరికడదాం

సంస్థాన్ నారాయణపురం: బెల్టు దుకాణాలను అరికడదాం- గ్రామాన్ని కాపాడుదాం అని సంస్థాన్‌నారాయణపురంలోని కొత్తగూడెం గ్రామస్తులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో బెల్టు దుకాణాలు నిర్వహించరాదని, మద్యానికి బానిస కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ


పూజలు చేస్తున్న అయ్యప్పమాలధారులు

భువనగిరి : పట్టణంలోని సావర్కర్ చౌరస్తా వద్ద అదివారం రాత్రి సావర్కర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వరూప, ఎన్‌వీడీ నాగేశ్వర్‌రావు, మోహన్‌గురుస్వాముల ఆధ్వర్యంలో పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డీఎస్పీ దోమకొండ నళిని హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదం, అల్పాహారాన్ని అందజేశారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోలీడర్స్ మాయ దశరథ, పోత్నక్ ప్రమోద్‌కుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్ గుప్తా, నిర్వహకులు శ్రీనివాస్ గుప్తా, నరేందర్ గుప్తా, చంద్రశేఖర్‌గౌడ్, దాసు, వినోద్ కుమార్, లక్ష్మణ్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఊరేగింపు

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఊరేగింపును ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నృత్యాలతో అంగరంగవైభవంగా ఊరేగింపు జరిగింది.

వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహిస్తున్న వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ సభ్యురాలు మర్రి వసంతలున్నారు. వారంతపు సంత ఆదివారం వారు ప్రారంభించారు. ప్రతి వారం ఆదివారం నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు బండమీది కృష్ణవేణి, కిరణ్‌కుమార్, దోటి లింగయ్య, జయమ్మ, తదిరతరలున్నారు.


సంతను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ